# ఆదికాండము 44 వ అధ్యాయము

## బెన్యామీను మీద అన్నలకున్న ప్రేమకు పరీక్ష

యోసేపు ఆ మనుష్యుల గోనెలు పట్టినంత ఆహార పదార్థములతో వాటిని నింపి ఎవరి రూకలు వారి గోనెమూతిలో
పెట్టుమనియు, 2 కనిష్ఠుని గోనెమూతిలో తన వెండి గిన్నెను అతని ధాన్యపు రూకలను పెట్టుమనియు, తన గృహనిర్వాహకునికి
ఆజ్ఞాపింపగా యోసేపు చెప్పిన మాట చొప్పున అతడు చేసెను. 3 తెల్లవారినప్పుడు ఆ మనుష్యులు తమ గాడిదలతో కూడ పంపివేయ
బడిరి. 4 వారు ఆ పట్టణమునుండి బయలుదేరి యెంతో దూరము వెళ్లక మునుపు, యోసేపు తన గృహనిర్వాహకుని చూచి-నీవు లేచి
ఆ మనుష్యుల వెంటబడి వెళ్లి వారిని కలిసికొని-మీరు మేలుకు కీడు చేయనేల? 5 దేనితో నా ప్రభువు పానము చేయునో దేనివలన
అతడు శకునములు చూచునో అది యిదే కదా? మీరు దీని చేయుట వలన కాని పని చేసితిరని వారితో చెప్పుమనెను. 6 అతడు
వారిని కలిసికొని ఆ మాటలు వారితో చెప్పినప్పుడు 7 వారు- మా ప్రభువు ఇట్లు మాటలాడనేల? ఇట్టి పని చేయుట నీ దాసులకు
దూరమవును గాక. 8 ఇదిగో మా గోనెలమూతులలో మాకు దొరికిన రూకలను కనానుదేశములో నుండి తిరిగితీసికొని వచ్చితిమి;
నీ ప్రభువు ఇంటిలోనుండి మేము వెండినైనను బంగారమునైనను ఎట్లు దొంగలిలుదుము? 9 నీ దాసులలో ఎవరియొద్ద అది దొరుకునో
వాడు చచ్చును గాక; మరియు మేము మా ప్రభువునకు దాసులముగా నుందుమని అతనితో అనిరి. 10 అందుకతడు-మంచిది,
మీరుచెప్పినట్టే కానీయుడి; ఎవరియొద్ద అది దొరుకునో అతడే నాకు దాసుడగును; అయితే మీరు నిర్దోషులగుదురని చెప్పెను.
11 అప్పుడు వారు త్వరపడి ప్రతివాడు తన గోనెను క్రిందికి దించి దానిని విప్పెను. 12 అతడు పెద్దవాడు మొదలుకొని చిన్నవానివరకు
వారిని సోదా చూడగా ఆ గిన్నె బెన్యామీను గోనెలో దొరికెను. 13 కావున వారు తమ బట్టలు చింపుకొని ప్రతివాడు తన గాడిదమీద
గోనెలు ఎక్కించుకొని తిరిగి పట్టణమునకు వచ్చెను. 14 అప్పుడు యూదాయును అతని సహోదరులను యోసేపు ఇంటికి వచ్చిరి.
అతడింక అక్కడనే ఉండెను గనుక వారు అతని యెదుట నేలను సాగిలపడిరి. 15 అప్పుడు యోసేపు-మీరుచేసిన యీ పని యేమిటి?
నావంటిమనుష్యుడు శకునము చూచి తెలిసికొనునని మీకు తెలియదా అని వారితో అనగా 16 యూదా ఇట్లనెన ౦-ఏలినవారితో
ఏమి చెప్పగలము? ఏమందుము?మేమునిర్దోషులమని యెట్లు కనుపరచగలము? దేవుడే నీ దాసుల నేరము కనుగొనెను. ఇదిగో మేమును
ఎవనియొద్ద ఆ గిన్నె దొరికెనో వాడును ఏలినవారికి దాసుల మగుదుమనెను. 17 అందుకతడు-అట్లు చేయుట నాకు దూరమవును
గాక; ఎవనిచేతిలో ఆ గిన్నె దొరికెనోవాడే నాకు దాసుడుగానుండును; మీరు మీ తండ్రియొద్దకు సమాధానముగా వెళ్లుడని చెప్పగా

**Chapter 44:*****Joseph's policy to stay his brethren, and try their affection for Benjamin.*** 44:1 And he
commanded the steward of his house, saying, Fill the men’s sacks *with* food, as much as they can carry, and put every man’s
money in his sack’s mouth. 44:2 And put my cup, the silver cup, in the sack’s mouth of the youngest, and his corn money. And
he did according to the word that Joseph had spoken. 44:3 As soon as the morning was light, the men were sent away, they and
their asses. 44:4 *And* when they were gone out of the city, *and* not *yet* far off, Joseph said unto his steward, Up, follow after the
men; and when thou dost overtake them, say unto them, Wherefore have ye rewarded evil for good? 44:5 *Is* not this *it* in which
my lord drinketh, and whereby indeed he divineth? ye have done evil in so doing. 44:6 And he overtook them, and he spake unto
them these same words. 44:7 And they said unto him, Wherefore saith my lord these words? God forbid that thy servants should
do according to this thing: 44:8 Behold, the money, which we found in our sacks’ mouths, we brought again unto thee out of the
land of Canaan: how then should we steal out of thy lord’s house silver or gold? 44:9 With whomsoever of thy servants it be
found, both let him die, and we also will be my lord’s bondmen. 44:10 And he said, Now also *let* it *be* according unto your
words; he with whom it is found shall be my servant; and ye shall be blameless. 44:11 Then they speedily took down every man
his sack to the ground, and opened every man his sack. 44:12 And he searched, *and* began at the eldest, and left at the youngest:
and the cup was found in Benjamin’s sack. 44:13 Then they rent their clothes, and laded every man his ass, and returned to the
city. 44:14 And Judah and his brethren came to Joseph’s house; for he *was* yet there: and they fell before him on the ground.
44:15 And Joseph said unto them, What deed *is* this that ye have done? wot ye not that such a man as I can certainly divine?
44:16 And Judah said, What shall we say unto my lord? what shall we speak? or how shall we clear ourselves? God hath found
out the iniquity of thy servants: behold, we *are* my lord’s servants, both we, and *he* also with whom the cup is found. 44:17 And
he said, God forbid that I should do so: *but* the man in whose hand the cup is found, he shall be my servant; and as for you, get
you up in peace unto your father.

## బెన్యామీను విడుదల కొరకు యూదా యోసేపును బ్రతిమలాడుట

18 యూదా అతని సమీపించి-ఏలినవాడా, ఒక మనవి; ఒక మాట యేలినవారితో తమ దాసుని చెప్పుకొననిమ్ము; తమ కోపము
తమ దాసునిమీద రవులుకొననీయకుము; తమరు ఫరో అంతవారుగదా . 19 ఏలినవాడు-మీకు తండ్రియైనను సహోదరుడైనను
ఉన్నాడా అని తమ దాసులనడిగెను. 20 అందుకు మేము-మాకు ముసలివాడైన తండ్రియు అతని ముసలితనమున పుట్టిన యొక

చిన్నవాడును ఉన్నారు; వాని సహోదరుడు చనిపోయెను, వాని తల్లికి వాడొక్కడే మిగిలియున్నాడు,వాని తండ్రి వానిని ప్రేమించుచున్నాడని
చెప్పితిమి. 21 అప్పుడు తమరు–నేనతని చూచుటకు అతని నాయొద్దకు తీసికొని రండని తమ దాసులతో చెప్పితిరి. 22 అందుకు
మేము– ఆ చిన్నవాడు తన తండ్రిని విడువలేడు. వాడు తన తండ్రిని విడిచినయెడల వాని తండ్రి చనిపోవునని యేలినవారితో
చెప్పితిమి. 23 అందుకు తమరు– మీ తమ్ముడు మీతో రానియెడల మీరు మరల నా ముఖము చూడకూడదని తమ దాసులతో
చెప్పితిరి. 24 కాబట్టి నా తండ్రియైన తమ దాసుని యొద్దకు మేము వెళ్లి యేలినవారి మాటలను అతనికి తెలియచేసితిమి. 25 మా
తండ్రి–మీరు తిరిగివెళ్లి మనకొరకు కొంచెము ఆహారము కొనుక్కొని రండని చెప్పినప్పుడు 26 మేము –అక్కడికి వెళ్లలేము; మా
తమ్ముడు మాతో కూడ ఉండినయెడల వెళ్లుదుము; మా తమ్ముడు మాతో నుంటేనేగాని ఆ మనుష్యుని ముఖము చూడలేమని చెప్పితిమి.
27 అందుకు తమ దాసుడైన నా తండ్రి–నా భార్య నాకిద్దరిని కనెనని మీరెరుగుదురు.28వారిలో ఒకడు నా యొద్దనుండి వెళ్లిపోయెను
అతడు నిశ్చయముగా దుష్టమృగములచేత చీల్చబడెననుకొంటిని, అప్పటినుండి అతడు నాకు కనబడలేదు. 29 మీరు నా యెదుటనుండి
ఇతని తీసికొనిపోయిన తరువాత ఇతనికి హాని సంభవించినయెడల నెరసిన వెండ్రుకలుగల నన్ను మృతుల లోకములోనికి దుఃఖముతో
దిగిపోవునట్లు చేయుదురని మాతో చెప్పెను. 30 కావున తమ దాసుడైన నా తండ్రి యొద్దకు నేను వెళ్లినప్పుడు ఈ చిన్నవాడు మా
యొద్ద లేనియెడల31 అతని ప్రాణము ఇతని ప్రాణముతో పెనవేసికొనియున్నది గనుక ఈ చిన్నవాడు మాయొద్ద లేకపోవుట అతడు
చూడగానే చనిపోవును. అట్లు తమ దాసులమైన మేము నెరసిన వెండ్రుకలు గల తమ దాసుడైన మా తండ్రిని మృతులలోకములోనికి
దుఃఖముతో దిగిపోవునట్లు చేయుదుము. 32 తమ దాసుడనైన నేను ఈ చిన్నవానినిగూర్చి నా తండ్రికి పూటపడి– నీ యొద్దకు
నేనతని తీసికొని రానియెడల నా తండ్రి దృష్టియందు ఆ నింద నా మీద ఎల్లప్పుడు ఉండునని చెప్పితిని. 33 కాబట్టి తమ దాసుడ
నైననన్ను ఈ చిన్నవానికి ప్రతిగా ఏలినవారికి దాసునిగా నుండనిచ్చి యీ చిన్నవాని తన సహోదరులతో వెళ్లనిమ్ము34. ఈ చిన్నవాడు
నాతోకూడ లేనియెడల నా తండ్రియొద్దకు నేనెట్లు వెళ్లగలను?వెళ్లినయెడల నా తండ్రికి వచ్చు అపాయము చూడవలసివచ్చునని చెప్పెను

***Judah's supplication to Joseph.*** 44:18 Then Judah came near unto him, and said, Oh my lord, let thy servant, I pray thee, speak a word in my lord’s ears, and let not thine anger burn against thy servant: for thou *art* even as Pharaoh. 44:19 My lord asked his servants, saying, Have ye a father, or a brother? 44:20 And we said unto my lord, We have a father, an old man, and a child of his old age, a little one; and his brother is dead, and he alone is left of his mother, and his father loveth him. 44:21 And thou saidst unto thy servants, Bring him down unto me, that I may set mine eyes upon him. 44:22 And we said unto my lord, The lad cannot leave his father: for *if* he should leave his father, *his father* would die. 44:23 And thou saidst unto thy servants, Except your youngest brother come down with you, ye shall see my face no more. 44:24 And it came to pass when we came up unto thy servant my father, we told him the words of my lord. 44:25 And our father said, Go again, *and* buy us a little food. 44:26 And we said, We cannot go down: if our youngest brother be with us, then will we go down: for we may not see the man’s face, except our youngest brother *be* with us. 44:27 And thy servant my father said unto us, Ye know that my wife bare me two *sons:* 44:28 And the one went out from me, and I said, Surely he is torn in pieces; and I saw him not since: 44:29 And if ye take this also from me, and mischief befall him, ye shall bring down my gray hairs with sorrow to the grave. 44:30 Now therefore when I come to thy servant my father, and the lad *be* not with us; seeing that his life is bound up in the lad’s life; 44:31 It shall come to pass, when he seeth that the lad *is* not *with us,* that he will die: and thy servants shall bring down the gray hairs of thy servant our father with sorrow to the grave. 44:32 For thy servant became surety for the lad unto my father, saying, If I bring him not unto thee, then I shall bear the blame to my father for ever. 44:33 Now therefore, I pray thee, let thy servant abide instead of the lad a bondman to my lord; and let the lad go up with his brethren. 44:34 For how shall I go up to my father, and the lad *be* not with me? lest peradventure I see the evil that shall come on my father.